pending scanning

रजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs.15.00 Paise.
మూల్యము : రూ.15.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं २ | नई दिल्ली | सोमवार | ४ जूलई २०११/२३ जेष्ठा | खण्ड १९ |
| No. 2 | New Delhi | Monday | 4 July, 2011/23 Jyeshtha | Vol. 19 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 4 జూలై 2011 / 23 జ్యేష్ఠ | సంపుటము 19 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 22nd March, 2011/Chaitra, 1933 Khara.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Advocates Act, 1961 [Act No.25 of 1961] (2) The Child Labour (Prohibition and Regulation) Act, 1986 [Act No. 61 of 1986] (3) The Designs Act, 2000 [Act No.16 of 2000] (4) The Commissions for Protection of Child Rights Act, 2005 [Act No. 4 of 2006] and (5) The State Emblem of India (Prohibition of Improper Use) Act, 2005 [Act No.50 of 2005] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) అడ్వకేట్ల చట్టము, 1961 (1961లోని 25వ చట్టము) (2) బాల శ్రామికుల (నిషేధ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 1986 (1986లోని 61వ చట్టము) (3) డిజైనుల చట్టము, 2000 (2000లోని 16వ చట్టము) (4) బాలల హక్కుల రక్షణ కమీషన్ల చట్టము, 2005 (2006లోని 4వ చట్టము) మరియు (5) భారత ప్రతీక (అనుచితముగా ఉపయోగించుటను నిషేధించుటకైన) చట్టము, 2005 (2005లోని 50వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# భారతదేశ ప్రతీక (అనుచితముగా ఉపయోగించుటను నిషేధించుటకైన) చట్టము, 2005.

(2005లోని 50వది)

[2005, డిసెంబరు, 20]

**భారతదేశ ప్రతీకను వృత్తిపర మరియు వాణిజ్య ప్రయోజనముల కొరకు అనుచితముగా ఉపయోగించుటను నిషేధించుటకును మరియు అందుకు సంబంధించిన లేకవాటికి ఆనుషంగికమైన విషయములను నిబంధించుటకైన చట్టము.**

భారత గణరాజ్యము యొక్క యాభై ఆరవ సంవత్సరములో ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది.

సంగ్రహనామము, విస్తరణ, వర్తింపు మరియు ప్రారంభము.

1.(1) ఈ చట్టమును భారత దేశ ప్రతీక (అనుచితముగా ఉపయోగించుటను నిషేధించుటకైన) చట్టము, 2005 అని పేర్కొనవచ్చును.

(2) ఇది యావద్భారత దేశానికి విస్తరించును మరియు ఇది భారతదేశం వెలుపల గల భారత పౌరులందరికి వర్తించును.

(3) ఇది, కేంద్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా అధికార రాజపత్రములో నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో, సందర్భమును బట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,-

(ఎ) "సమర్థ ప్రాధికారి" అనగా తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద ఏదేని కంపెనీని, ఫర్మును, ఇతర వ్యక్తుల నికాయమును లేక ఏదేని వ్యాపార చిహ్నమును లేక డిజైనును రిజిస్టరు చేయుటకు లేక పేటెంటును మంజూరీ చేయుటకు సమర్థత కలిగిన ప్రాధికారి అని అర్థము;

(బి) "చిహ్నము" అనగా ప్రభుత్వము యొక్క అధికార ముద్రగా ఉపయోగించుటకు అనుసూచిలో వివరించి నిర్దిష్టపరచిన భారతదేశ ప్రతీక అని అర్థము;

చిహ్నమును అనుచితంగా ఉపయోగించుటకై నిషేధము.

3. తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమున్నప్పటికినీ ఏ వ్యక్తి గాని ఈచిహ్నమును లేదా దాని ఏదేని పోలికల అనుకరణను కేంద్ర ప్రభుత్వము లేక ఈ విషయములో వారిచేత ప్రాధికారమీయబడినట్టి ఆ ప్రభుత్వపు ఎవరేని అధికారి యొక్క పూర్వానుమతి లేకుండా అది ఆ ప్రభుత్వమునకు సంబంధించినదని లేక కేంద్ర ప్రభుత్వము లేక సందర్భానుసారంగా రాజ్య ప్రభుత్వ అధికారిక దస్తావేజు అన్న భావము కలిగించు రీతిలో ఉపయోగించరాదు.

విశదీకరణ: ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల కొరకు "వ్యక్తి" అను పదపరిధి యందు కేంద్ర ప్రభుత్వము లేక రాజ్య ప్రభుత్వముల యొక్క మాజీ కార్యనిర్వహకుడు చేరియుండును.

అక్రమ లాభార్జన కొరకు చిహ్నమును ఉపయోగించుటపై నిషేధము.

4. ఏ వ్యక్తిగాని ఈ చిహ్నమును విహితపరచబడినట్టి కేసులలోతప్ప మరియు అట్టి నిబంధనల క్రింద ఏదేని వర్తకము, వ్యాపారము, ఆజీవిక లేక వృత్తి లేక ఏదేని పేటెంటు పేరు లేక వ్యాపార చిహ్నము లేక డిజైనులో ఉపయోగించ రాదు.

కొన్ని కంపెనీలు మొదలగు వాటి రిజిస్ట్రీకరణను నిషేధించుట.

5. (1) తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమున్నప్పటికినీ, ఏ సమర్థ ప్రాధికారియును,-

(ఎ) ఈ చిహ్నమును కలిగియున్న ఏదేని వ్యాపార చిహ్నము లేక డిజైనును రిజిస్టరు చేయరాదు, లేక

(బి) ఈ చిహ్నముతో కూడియున్న పేరు ఉన్నట్టి ఏదేని నవకల్పనకు పేటెంటును మంజూరుచేయరాదు.

(2) ఏదేని చిహ్నము అనుసూచిలో నిర్దిష్టపరచబడినట్టి చిహ్నమా లేదా దానిని పోలికల అనుకరణమా అను ప్రశ్న వచ్చినప్పుడు ఆ సమర్థ ప్రాధికారి ఆ ప్రశ్నను కేంద్ర ప్రభుత్వమునకు నిర్దేశించవలెను మరియు దానిపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయము అంతిమమై యుండవలెను.

చిహ్నమును ఉపయోగ క్రమబద్ధీకరణకు కేంద్ర ప్రభుత్వ సాధారణ అధికారాలు.

6.(1) కేంద్ర ప్రభుత్వము విహితపరచబడినట్టి నిర్బంధనలకు మరియు షరతులకు లోబడి ఈ అధికార చిహ్నము యొక్క ఉపయోగమును రాజ్య ప్రభుత్వము మరియు విదేశములలోని రాజ్య దౌత్య కార్యాలయములలోని వ్యవస్థలతోసహా వారి కార్యాలయములలో ఈ అధికారిక చిహ్న ఉపయోగమును క్రమబద్ధీకరించుటకు తమకు అవసరమని తోచినట్టి నిబంధనలను నియమముల ద్వారా చేయవచ్చును.

(2) ఈ చట్టము యొక్క నిబంధనలకు లోబడి, కేంద్ర ప్రభుత్వము,-

(ఎ) సంవిధానపు ప్రాధికారములు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభల సభ్యులు, కేంద్ర ప్రభుత్వము మరియు రాజ్య ప్రభుత్వముల అధికారులచే ఉపయోగించబడు లేఖన సామగ్రిపై ఈ చిహ్నమును వాడుట మరియు అర్ధాధికార లేఖన సామగ్రిపై ఈ చిహ్నములను ముద్రించు లేదా ఉబ్బెత్తుగా అచ్చువేయు విధానములను అధిసూచించుటకు;

(బి) చిహ్నమును కలిగియున్న అధికారి మొహరు యొక్క డిజైనును నిర్దిష్టపరచుటకు;

(సి) సంవిధాన ప్రాధికారుల, విదేశీ ప్రముఖులు, కేంద్రప్రభుత్వ మరియు రాజ్య ప్రభుత్వముల యొక్క మంత్రుల వాహనములపై ఈ చిహ్న ప్రదర్శనమును పరిమితమొనర్చుటకు;

(డి) భారత దేశములోని ప్రభుత్వ భవనములపై రాజ్య దౌత్య కార్యాలయముపై మరియు విదేశములలో భారత కాన్సులేటు కార్యాలయములు ఉన్నట్టి భవనములపై ఈ చిహ్నప్రదర్శనము కొరకు మార్గదర్శ సూత్రాలను నిబంధించుటకు;

(ఇ) విద్యా విషయక ప్రయోజనముల మరియు సాయుధబలములకు చెందిన వ్యక్తుల ఉపయోగముతో సహా వివిధ ఇతర ప్రయోజనముల కొరకు ఈ చిహ్నమును ఉపయోగించుటపై షరతులను నిర్దిష్టపరచుటకు;

(ఎఫ్) పైన తెలియజేసిన అధికారాలను ఉపయోగించుట కొరకు అవసరమని లేక ఉపయుక్తమని కేంద్ర ప్రభుత్వము భావించినట్లుగా (చిహ్నము యొక్క డిజైనును దానిని ఉపయోగించు రీతితో సహా) అట్టి అన్ని పనులను చేయుటకు:

అధికారము కలిగియుండవలెను.

పెనాల్టీ.

7. (1) 3వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలు ఉల్లంఘించిన ఎవరేని వ్యక్తి రెండు సంవత్సరములదాకా ఉండగల కాలావధికి కారావాసముతోను లేక అయిదు వేలరూపాయల వరకు ఉండగల జరిమానాతోను లేక రెండింటితోను శిక్షించబడదగి ఉండవలెను లేక ఈ పరిచ్ఛేదము క్రింద అపరాధమునకు ఇంతకుముందే దోష స్థాపితుడై ఉండి మరల ఏదేని అట్టి అపరాధమునకు దోషస్థాపితుడైనచో, రెండవ మరియు తదుపరి ప్రతి అపరాధమునకు ఆరుమాసములకు తక్కువ కాకుండా రెండు సంవత్సరముల దాకా ఉండగల కాలావధికి కారావాసముతోను మరియు అయిదు వేల రూపాయల దాకా ఉండగల జరిమానాతోను అతనిని శిక్షించబడదగి ఉండవలెను.

(2) ఏదేని అక్రమ లాభం కొరకు 4వ పరిచ్ఛేదములోని నిబంధనలు ఉల్లంఘించినట్టి ఎవరేని వ్యక్తిని ఆరుమాసములకు తక్కువ కాకుండా రెండు సంవత్సరముల దాకా ఉండగల కాలావధికి కారావాసముతోను మరియు అయిదు వేల రూపాయల దాకా ఉండగల జరిమానాతోను అట్టి అపరాధమునకు శిక్షించబడదగి ఉండవలెను.

అభియోగము కొరకు పూర్వ మంజూరీని పొందుట.

8. కేంద్ర ప్రభుత్వము లేక ఈ విషయములో కేంద్ర ప్రభుత్వము యొక్క సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ప్రాధికారమీయబడిన ఎవరేని అధికారి యొక్క పూర్వ మంజూరుతోనే తప్ప ఈ చట్టము క్రింద శిక్షించదగు ఏదేని అపరాధమునకు అభియోగమును మోపరాదు.

J-152-30

వ్యావృత్తులు.

9. తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో అతనికి విరుద్ధముగా వేసియున్నట్టి ఏదేని దావా లేక ఇతర ప్రొసీడింగుల నుండి ఎవరేని వ్యక్తిని మినహాయించడానికి ఈ చట్టములోనిదేదియు నిబంధించబడరాదు.

అధికమించు ప్రభావము ఈ చట్టము కలిగియుండుట.

10. ఈ చట్టము యొక్క నిబంధనలు లేక దాని క్రింద చేసిన నియమములు ఏదేని ఇతర అనుశాసనములో లేక అట్టి అనుశాసనము ద్వారా ప్రభావము కలిగియున్నట్టి పత్రములో కలిగియున్నదానికి అసంగతంగా ఏమున్నప్పటికినీ ప్రభావము కలిగియుండును.

నియమములు చేయుటకు అధికారము.

11. (1) కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజ్య పత్రములో అధిసూచన ద్వారా ఈ చట్టపు ప్రయోజనములు నెరవేర్చుటకుగాను నియమములు చేయవచ్చును.

(2) ముఖ్యముగాను, పై అధికారపు వ్యాపకతకు భంగము వాటిల్లకుండాను అట్టి నియమములు ఈ క్రింది వాటిలో అన్నింటిని లేక వాటిలో ఏవేని విషయముల కొరకు నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) 4వ పరిచ్ఛేదము క్రింద చిహ్నము ఉపయోగమును క్రమబద్ధీకరించుటకైన సందర్భాలు మరియు షరతులు;

(బి) ప్రభుత్వము యొక్క అధికారిక ముద్రలో చిహ్న ఉపయోగమును క్రమబద్ధీకరించుటకు చేయునియమములు మరియు 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)క్రింద వాటికి సంబంధించిన నిర్బంధనలను మరియు షరతులను నిర్దిష్టపరచవలెను;

(సి) లేఖన సామగ్రిపై చిహ్నమును ఉపయోగించుట, చిహ్నమును కలిగి యున్నట్టి అధికారిక మొహరు యొక్క డిజైను మరియు 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింది ఇతర విషయములు;

(డి) 8వ పరిచ్ఛేదము క్రింద అభియోగమును దాఖలు చేయుటకు పూర్వ మంజూరీ నిచ్చుటకు సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువుచేత ప్రాధికారమీయ-బడిన అధికారి; మరియు

(ఇ) విహితపరచవలసి వున్న లేక విహితపరచదగిన ఏదేని ఇతర విషయము.

(3) ఈ చట్టము క్రింద చేయబడిన ప్రతి నియమము, అది చేయబడిన తర్వాత వీలైనంత త్వరితముగా పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షములో, అది అధివేశనము లోనున్నప్పుడు మొత్తము ముప్పది దినముల కాలావధి వరకు ఉంచబడవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములోగాని రెండు అనుక్రమ అధివేశనములోగాని చేరియుండ వచ్చును. మరియు దానిని అట్లు ఉంచిన అధివేశనముగాని దాని అవ్యవహితానంతర అధివేశనముగాని ముగియు లోపల ఉభయ సదనములు ఆ నియమములలో ఏవేని

మార్పులు చేయుటకు అంగీకరించిన యెడల లేక ఉభయ సదనములు ఆ నియమము చేయబడరాదని అంగీకరించిన యెడల సందర్భానుసారముగ, ఆ నియమము అట్టి మార్పు చేయబడిన రూపములో మాత్రమే తదనంతరం ప్రభావము కలిగియుండును లేక ప్రభావశూన్య రహితమైనదగును. అయినప్పటికీ, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

J-152-31

## అనుసూచి

## 2(బి) పరిచ్ఛేదమును చూడుము

## భారతదేశ ప్రతీక వివరములు మరియు డిజైను

భారతదేశ ప్రతీక, సారనాథ్ వస్తు ప్రదర్శనశాలలో ఉంచబడిన అశోకుని యొక్క సారనాథ్ లోని సింహపు ముఖ భాగము నుండి తీసుకోబడింది. ఈ సింహపు ముఖ భాగము వృత్తాకార పలకముపై వెనుకకు వాలి ఉన్న నాలుగు సింహాలను కలిగిఉన్నది. పలకము యొక్క క్రింది భాగములో ఏనుగు, ఎగురుతున్న గుర్రము, ఎద్దు మరియు సింహము యొక్క బొమ్మలు నిర్ధిష్టముగా చిత్రీకరించబడి ఉన్నాయి. వీటి మధ్య ధర్మచక్రము, మొగ్గాకారములో ఉన్న తామర పువ్వుపై చిత్రీకరించబడి ఉంది.

సింహపు ముఖ భాగము మధ్యలో ధర్మచక్రముతో కూడిన పలకముపై నిలబడి ఉన్న మూడు సింహాలను చూపుచున్నది మరియు ఆ పలకముపై కుడి వైపున ఎద్దు, ఎడమ వైపున ఎగురుతున్న గుర్రము చిత్రీకరించబడి ఉంది. దీనిని భారతదేశ ప్రతీకగా స్వీకరించబడింది. మొగ్గాకారములో ఉన్న తామర పువ్వును వదిలిపెట్టడం జరిగింది.

దేవనాగరి లిపిలో వ్రాయబడిన "సత్యమేవ జయతే" అనగా సత్యము మాత్రమే జయించును, అన్న సూక్తిని భారతదేశ ప్రతీకలో భాగంగా సింహపు ముఖభాగము క్రింద వ్రాయబడింది.

భారతదేశ ప్రతీక I లేక IIవ అనుబంధములలో పొందుపరచినట్టి డిజైనుకు అనుగుణంగా ఉన్నది.

## అనుబంధము-I



# సత్యమేవ జయతే

గమనిక:- కార్యాలయ సామగ్రి, మొహరులలో మరియు అచ్చు ముద్రణలో ఉపయోగించుటకై చిన్న పరిమాణాలలో తిరిగి ముద్రించు నిమిత్తం ఉద్దేశించిన సరళ రూపంలోని డిజైను.

8/G118

## అనుబంధము-II



# సత్యమేవ జయతే

గమనిక:- ఈ డిజైను మరింత వివరంగా ఉన్నది. మరియు ఇది పెద్ద పరిమాణాలలో తిరిగి ముద్రించుటకు ఉద్దేశించబడింది.

వి.కె. భాసిన్,

కార్యదర్శి, భారత ప్రభుత్వము.

PRINTED BY THE COMMISSIONER OF PRINTING, STATIONERY AND STORES PURCHASE AT THE GOVERNMENT SECRETARIAT PRESS ©, MINT COMPOUND, HYDERABAD. ANDHRA PRADESH, 2010